ఎస్‌బీఐ బ్రాంచ్ ఏర్పాటుకు అధికారుల సర్వే

గూడూరు, జూన్ 24: మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచి ఏర్పాటుకు ఆ బ్యాంకు అధికారులు మంగళవారం ప్రాథమికంగా సర్వే చేసుకున్నట్లు తెలిసింది. మండలంలో ఒకే ఒక్క జాతీయ బ్యాంకు (యూనియన్ బ్యాంకు) ఉండగా రద్దీ నెలకొంది. ఈ బ్యాంకులో 16వేలకు పైగా ఖాతాదారులు ఉండగా నిత్యం కిక్కిరిసిపోతోంది. బ్యాంకు అవసరాలకు ఖాతాదారు వెళ్తే గంటల తరబడి ఉంటున్నారు. దీంతో కొందరు సుదూర ప్రాంతాల్లోని జాతీయ బ్యాంకులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో అదనంగా జాతీయ బ్యాంకు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఈనెల 4న 'రోజంతా బ్యాంకులోనే..' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ స్పందించి, ఈనెల 11న మండల కేంద్రంలోని ఏకైక జాతీయ బ్యాంకును సందర్శించి వివరాలను ఆరాతీశారు. ఎస్‌బీఐ ఉన్నతాధికారులతో మాట్లాడి మండలంలో బ్రాంచి ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐకి చెందిన ఉన్నతాధికారులు ఆర్ఎం ఏఎన్‌వీ సుబ్బారావు, ఇతర అధికారులు భరత్, అరవింద్ మంగళవారం సర్వే చేసుకున్నట్లు తెలిసింది. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, డ్వాక్రా గ్రూపు మహిళా సంఘాల వివరాలు, ఉద్యోగుల, వ్యాపారుల వివరాలు, వారి లావాదేవీలను ప్రాథమికంగా అంచనా వేసుకున్నట్లు తెలిసింది. తొలుత ఎస్‌బీఐ పాయింట్ ఏర్పాటు చేసుకుని కొంత మంది ఖాతాదారులను నమోదు చేసుకున్న తర్వాత పూర్తి స్థాయిలో బ్యాంకు ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలి

ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీదేవి

దంతాలపల్లి, జూన్ 24: హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు, హాస్టల్ నిర్వాహకులు శ్రద్ధ పెట్టాలని ఎంఈవో శ్రీదేవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలను అమె సందర్శించారు. విద్యార్థుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నాగరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కాలిపోయిన వంట సామగ్రి

కురవి, జూన్ 24: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన మండలంలోని పెద్దతండాలో సోమవారం రాత్రి జరిగింది. తండాకు చెందిన గుగులోత్ మోతీలాల్ తండాలో కొత్తగా ఇల్లు నిర్మిస్తున్నాడు. పక్కనే తాత్కాలికంగా ఉండేందుకు రేకు లషెడ్ నిర్మించుకుని ఉంటున్నాడు. రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లో సామగ్రి, ఫ్రిజ్, దుస్తులు, రూ.2లక్షలు నగదు, వంట సామగ్రి కాలిపోయాయి.

వానొస్తే మునుగుడేనా?

- గత ఏడాది వర్షాలకు జలమయమైన కురవి బస్టాండ్
- ఇటీవల బురదగా ఆవరణ
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, భక్తులు
- సీసీ చేసి, చుట్టూ కాల్వ నిర్మించాలని డిమాండ్

ఇటీవల కురిసిన వర్షానికి చిత్తడైన ఆర్టీసీ కురవి బస్టాండ్

గత ఏడాది బస్టాండ్ చుట్టూ చేరిన వాననీళ్లు

కురవి, జూన్ 24: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ చిన్నపాటి వర్షానికే బురదమయం అవుతోంది. మండల కేంద్రం కావడం, ఇక్కడే మహిమాన్విత వీరభద్రస్వామి ఆలయం ఉండడంతో 1996, ఫిబ్రవరి 29న ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటైంది. ఆ తర్వాత అధికారుల పర్యవేక్షణ లోపంతో బస్టాండ్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రజల డిమాండ్ మేరకు ఇటీవల పునఃప్రారంభమైంది. చుట్టూ ప్రహరీ నిర్మించారు. లోతట్టుగా ఉండటంతో గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన వర్షానికి ఆవరణలో నీరు నిలిచి బస్టాండ్ పూర్తిగా మునిగింది. ఓ వైపు ఎత్తయిన కాల్వ, మూడు వైపులా బస్టాండ్ ప్రహరీ ఉండడంతో నీళ్లతో నిండిపోయింది. ప్రస్తుతం ఆవరణలో సీసీ చేయకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సుదూర ప్రాంతాల నుంచి భక్తులు

తెలంగాణలోనే ప్రఖ్యాతి చెందిన వీరభద్రస్వామి ఆలయానికి స్వరాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. వారు సౌకర్యంగా లేని బస్టాండ్ ఉసూరుమంటున్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో వారాంతపు సంత జరుగుతుంది. ఇతర జిల్లాల నుంచి, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా వ్యాపారులు వస్తుంటారు. ఆది వారం వీరభద్రస్వామికి మొక్కులు, సోమవారం వారాంతపు సంతకు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. రోజూ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విద్యార్థులు, వ్యాపారులు జిల్లా కేంద్రానికి వెళ్తుంటారు.

కురవి సర్కిల్

మహబూబాబాద్‌కు దగ్గరలో ఉన్న కురవి చుట్టుపక్కల గ్రామాలు, జిల్లాలకు వెళ్లేందుకు సర్కిల్‌గా చెప్పవచ్చు. 365, 365ఏ జాతీయ రహదారులు ఉంటాయి. మహబూబాబాద్ నుంచి వయా సూర్యపేట హైదరాబాద్‌కు ఇక్కడి నుంచే వెళ్లాలి. అదేవిధంగా మహబూబాబాద్ నుంచి ఖమ్మం, అటు ఆంధ్రప్రదేశ్‌కు నుంచే వెళ్లాలి. మరిపెడ, నేరడ, భద్రాచలానికి ఇక్కడి నుంచే వెళ్తుంటారు.

ఆవరణ సీసీ, చుట్టూ కాల్వ అవసరం

ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం సీసీ చేయాలి. చుట్టూ వర్షపు నీరు పోవడానికి కాల్వ నిర్మించాలి. చుట్టూ వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలి. బస్టాండ్ ముందు ఆరోగ్య ఉప కేంద్ర భవనం ఉంది. ఊరుబయట ఖమ్మం ప్రధాన రహదారిని ఆనుకుని పీహెచ్‌సీ నిర్మాణమైంది. వైద్యసేవలు కొనసాగుతున్నాయి. పాతబడిన ఉపకేంద్రాన్ని తొలగిస్తే బస్టాండ్ మరింత సుందరంగా చేయవచ్చు.

నిలబడే చాన్స్ కూడా లేదు

ప్రయాణికులతో రద్దీగా ఉండే బస్టాండ్ అధ్వానంగా మారింది. వర్షం వస్తే పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నిలబడే అవకాశం కూడా లేకుండా పోతోంది. కూర్చునేందుకు కుర్చీల్లేవు. చిన్న చినుకులు పడినా బస్టాండ్‌లో ప్రయాణీకులు వెళ్లే పరిస్థితి లేదు. గతంలో బురదలో బస్సులు దిగబడ్డాయి. ఇప్పటికైనా అధికారులు సీసీ చేయాలి.

– గంధసిరి జ్యోతిబసు, విద్యార్థి సంఘ నాయకుడు

హామీలన్నీ నెరవేర్చుతాం

ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్

కురవి, జూన్ 24: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. రైతు భరోసా సంబురాల్లో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. గుడిసెంటర్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా రైతు భరోసా ఇవ్వడం జరిగిందని, స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో డీఏఓ విజయలక్ష్మి, ఏడీఆ విజయచంద్ర, ఏవోలు మోహన్, శ్రీదేవి, నర్సింహారావు, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరభద్రం గౌడ్, బండి వెంకట్‌రెడ్డి, గార్లపాటి భరద్వాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 'గుడిపూడి' పరామర్శ

నివాళులర్పిస్తున్న నవీన్‌రావు

మరిపెడ, జూన్ 24: పురపాలక సంఘం పరిధి ఎస్సీ కాలనీకి చెందిన బాషిపంగు వీరయ్య(60) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు సందర్శించి వీరయ్య పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. 11వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, మట్టే కాటయ్య, ఎడెల్లి ఉప్పలయ్య, బాషిపంగు మల్లయ్య, బాషిపంగు కృష్ణ, బీ సోమన్న, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిపెడ కమిషనర్‌గా విజయానంద్

మరిపెడ, జూన్ 24: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో బదిలీ, పదోన్నతుల్లో భాగంగా మరిపెడ పురపాలక సంఘం కమిషనర్‌గా విజయానంద్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ శ్రీదేవి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. డోర్నకల్ పురపాలక సంఘం కార్యాలయంలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదోన్నతిలో మరిపెడకు కమిషనర్‌గా నియమితులయ్యారు. త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు.

మోడల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నెల్లికుదురు, జూన్ 24: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పీ ఉపేందర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న, చేసుకోని వారందరూ అడ్మిషన్ పొందేందుకు అర్హులేనని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. మండలంలోని దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం ఉందని తెలిపారు. కాగా 6, 7 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ పొందేందుకు మండలంలోని విద్యార్థులు అర్హులని వివరించారు. పూర్తి వివరాల కోసం 9912503414 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పరిశీలిస్తున్న ఎంఈవో రాందాస్

ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలి

నెల్లికుదురు, జూన్ 24: విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించినప్పుడు ఉన్నత చదువుల్లో ప్రతిభ కనబరుస్తారని ఎంఈవో ఏ రాందాస్ అన్నారు. మండలంలోని భగ్నతండా, పీన్యా తండా ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఎంఈవో సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలో కొత్తగా చేరిన విద్యార్థుల సంఖ్య? ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోజూ యాప్ ద్వారా స్టూడెంట్ ఫేస్ రికగ్నైజ్డ్ అటెండెన్స్ తీసుకోవాలని, ఎండీఎం యాప్‌లో విద్యార్థుల సంఖ్య ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ప్రాథమిక విద్యాయే విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాదియని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బానోత్ లక్ష్మణ్, శ్రీదేవి, ఉపాధ్యాయులు అశోక్, గీత పాల్గొన్నారు.

గూడూరు: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అమెరికా దాడి పై వామపక్ష పార్టీల నిరసన

మహబూబాబాద్ రూరల్/ గూడూరు, జూన్ 24: ఇరాన్‌పై అమెరికా దాడిపై వామపక్ష పార్టీలు మంగళవారం నిరసన తెలిపాయి. మహబూబాబాద్ పట్టణంలో వివేకానంద సెంటర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దహనం చేశారు. గూడూరు మండల కేంద్రంలో ఎంసీపీఐయూ నాయకులు పార్టీ జెండాలతో నిరసన తెలిపారు. ఆయా నాయకులు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదంతో ఇరాన్‌పై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. శాంతి చర్చలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. మహబూబాబాద్‌లో గౌని ఐలయ్య, సాదుల శ్రీనివాస్ పాయ చిన్న చంద్రన్న, పెరుగు కుమార్, మదార్, గూడూరులో ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న, సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, రామయ్య, బుచ్చి రామయ్య, సత్తయ్య, రామ్మోహనచారి, వీరస్వామి పాల్గొన్నారు.

వనభోజనాలకు వెళ్తున్న మహిళలు

కల్వల గ్రామంలో సామూహిక వనభోజనాలు

కేసముద్రం, జూన్ 24: మండలంలోని కల్వల గ్రామంలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పెద్దమ్మతల్లి గుడికి సామూహిక వనభోజనాలకు వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకున్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి డీఈఓ ఆర్థికసాయం

తొర్రూరు, జూన్ 24: పట్టణానికి చెందిన సీఆర్పీ సర్వీ రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా దశదిన కర్మకు డీఈఓ ఏ రవీందర్‌రెడ్డి హాజరై సంతాపం తెలిపారు. డీఈఓ మాట్లాడుతూ దాతల సహకారంతో రమేశ్ ఇద్దరు కుమార్తెల భవిష్యత్ కోసం రూ.3లక్షల 20వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పాస్‌బుక్‌లు, తాత్కాలిక అవసరాల కోసం రూ.5వేల నగదు అందజేసినట్లు తెలిపారు. ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయ సంఘాల నేత మల్లేశం, సంఘ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరాము పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాలో ఇబ్బందులు ఉండొద్దు

మహబూబాబాద్ రూరల్, జూన్ 24 : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి పట్టణంలో కనీసం 500 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి ఇల్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని, 25వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జడ్పీ సీఈవో పురుషోత్తం, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్లయింటు అయిన గోనెల యల్లయ్య, తండ్రి సోమయ్య, నివాసం దంతాలపల్లి గ్రా॥ & మం॥ మహబూబాబాద్ జిల్లా గారి నుండి సంజాయిషీ పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తి విక్రయ రిజిస్టార్ విక్రయ దస్తావేజు నెం.8073/2022 ద్వారా జనిగేల వెంకన్న, తండ్రి భిక్షమయ్య గారి కొనుగోలు చేసి ఆనాటి నుండి తమ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు కలిగియున్నారు. ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెంబరు 8073/2022 దస్తావేజుకు మూలాధారమైన ఒరిజినల్ లింకు దస్తావేజు నెంబర్లు 4405/2011, 5902/2009 అయి వున్నవి. ఇట్టి లింకు డాక్యుమెంటులలో నుండి 4405/2011 ఒరిజినల్ లింకు డాక్యుమెంటు దంతాలపల్లిలో జిరాక్సు తీసుకునే సమయంలో పోయినది. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కొరకు ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజును నా క్లయింటు అయిన గోనెల యల్లయ్య గారు ఏదైనా బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గానీ, లీజు గాని ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆధార పత్రాలతో వారి యొక్క హక్కులు సంక్రమించియున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆధార పత్రాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేది నుండి ఒక వారం (7) రోజులలో తెలుపుకొనగలరు. దరిమిలా వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింట్‌ను ఏ విధముగా కూడా బాధ్యతను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

షెడ్యూలు ఆస్తి:

గ్రామ పంచాయితీ దంతాలపల్లి మండలం, మండల పరిషత్తు నర్సింహులపేట జిల్లా, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల దంతాలపల్లి గ్రామములోని సర్వే నెం.408 మింజుములే ప్లాట్ నెం.12 (పార్ట్) మరియు 13 (పార్ట్)లలోని ఖాళీ విస్తీర్ణం 90 చ.గ.లు నమము 78.25 చ.మీటర్లకు హద్దులు:

ఉత్తరం: అమ్మినవారి స్థలం, దక్షిణం: 15 ఫీట్ల ప్రపోజల్ రోడ్డు, తూర్పు: 15 ఫీట్ల ప్రపోజల్ రోడ్డు, పడమర: 15 ఫీట్ల ప్రపోజల్ రోడ్డు

సం/- నాగబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
ఇం.నెం.3-199/1/సి, పబ్లిక్ క్లబ్ ఎదురుగా, నయానగర్, కోదాడ-508206
సూర్యాపేట జిల్లా, సెల్ నెం.9848256389

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సర్టిఫికెట్స్ పోయినవి

★నేను కుక్కముడి రఘు, తండ్రి: కుక్కముడి రవి, నివాసం: 35-6-561, 100 ఫీట్ల రోడ్, అమరావతినగర్, హన్మకొండ. నా యొక్క 10th, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ భవానినగర్ జిరాక్స్ షాప్ నుండి కాజీపేట వెళ్ళుచుండగా పోయినవి. Certificate : 10th Roll No. 1331107556, Inter Reg.No.:1520224223 సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికినచో దయచేసి సంప్ర: సెల్ : 9177418226.
NTW-000

BUSINESS OFFER

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక

మహబూబాబాద్ రూరల్, జూన్ 24 : తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాలకు మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి మొత్తం వంద మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో వివిధ క్రీడల్లో ప్రతిభ గల 20 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఈటీలు చాంప్ల, వెంకటేశ్వర్లు, కుమార్, విజయ్‌చందర్, వీరభద్రం పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. దంపతులకు తీవ్రగాయాలు

కురవి, జూన్ 24: ప్రమాదవశాత్తు ఆటోబోల్తా పడి, దంపతులకు గాయాలైన ఘటన మండలంలోని రాజోలు – బలపాల గ్రామాల నడుమ మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. బలపాల గ్రామానికి చెందిన ఉపేందర్, భార్య కవిత సొంత ఆటోలో జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. రాజోలు శివారులోని మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వారిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వెంచర్ రోడ్డు ధ్వంసం

డోర్నకల్, జూన్ 24: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని పంపుబావి తండా వద్ద వీరభద్ర కాలనీ వెంచర్‌లో రోడ్డును మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీవో) రమేశ్ మంగళవారం ధ్వంసం చేశారు. కాగా, వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని, 26 ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టామని, తనకు న్యాయం చేయాలని మున్సిపల్ టీపీవోపై యజమాని చీర్ల వీరభద్ర పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్‌ను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేవనే రోడ్డు ధ్వంసం చేసినట్లు తెలిపారు.

గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 24 : ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకోగా 23సార్లు దాడి చేసి అక్రమంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను కట్టించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజమౌళి, బేబీ, శైలజ, మాధవి, రజినీ పాల్గొన్నారు.

పోచారం పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ

పెద్దవంగర, జూన్ 24: మండలంలోని పోచారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, ఉపాధ్యాయుల సహకారంతో పరీక్షప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్‌ను ఎంఈవో బీ శ్రీనివాస్ పంపిణీ చేశారు. గ్రామ ప్రత్యేక అధికారి శేషవల్లి, సీడబ్ల్యూసీ చైర్మన్ నాగవాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొలిపాక బాలరాజు, ఉపాధ్యాయులు మురళి, సేవాతరుణి ప్రతినిధులు వాణి, మణి, శైలజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించిన ఎంఈవో శ్రీనివాస్

అబ్దుల్ ఖదీర్‌కు ఎస్పీ అభినందన

ఎస్పీ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కానిస్టేబుల్ అబ్దుల్ ఖదీర్

మరిపెడ, జూన్ 24: మహబూబాబాద్ ఎస్పీ కార్యాలయంలోని వెల్ఫేర్ విభాగంలో రైటర్‌గా పనిచేస్తున్న మరిపెడ మండలానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖదీర్‌ను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అభినందించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈమేరకు వెల్ఫేర్‌లో రైటర్‌గా అనతి కాలంలోనే అధికారుల మన్ననలు పొందిన అతడికి ఎస్పీ ఉత్తమ పోలీస్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందించాలి

వైద్యసేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, జూన్ 24 : ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలన్నారు. హాస్పిటల్‌లో సిబ్బందితో రోజూ శానిటేషన్ పనులు చేయించాలన్నారు. డాక్టర్లు రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వైద్యసేవలపై నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్‌లో అందిస్తున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.10వేలు విరాళం

రూ.10వేలు హెచ్ఎం జానయ్యకు అందజేస్తున్న హిందీ టీచర్ శ్రీధర్

కురవి, జూన్ 24 : మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) గ్రామ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఇదే పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు ఈ శ్రీధర్ తన తండ్రి రిటైర్డ్ టీచర్ మల్లేశం జ్ఞాపకార్థం రూ.10వేల విరాళాన్ని హెచ్ఎం జానయ్యకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి చదువుతో పేదరికాన్ని జయించి ఉపాధ్యాయు